05ATP27_05ATP27.qxd 03-02-2023 PM 11:32 Page 1



## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

-అవగాహన కార్యక్రమంలో యుపీఎస్ సీఐ వి.హరినాధ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కొత్తపుంతలు తొక్కుతున్న తరుణంలో ప్రతిఒక్కరూ సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని యుపీఎస్ సీఐ వి.హరినాధ్ సూచించారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ వి.హరినాధ్ మాట్లాడుతూ సెల్‌ఫోన్లు, ఇంటర్‌నెట్, ఆన్‌లైన్ వేదికల వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందన్నారు. మహిళలు పిల్లలే లక్ష్యంగా సైబర్ మోసాలు, వేధింపులు అధికమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అరుణ జ్యోతి, మహిళా పోలీస్ కవిత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైప్‌లైన్ లీకేజీకు మరమ్మతులు

-ఇందిరానగర్ 3వ క్రాస్ ప్రజలకు తొలగిన ఇబ్బందులు



పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమిదా సిబ్బంది

వార్త ప్రభావం

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** పట్టణంలోని ఇందిరానగర్ 3వ లైన్ మలుపువద్ద తాగునీటి పైప్‌లైన్ లీకేజీను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అరికట్టారు. భూమిలోపల పైప్‌లైన్ పగిలి నీరు వృధా అవుతోందని అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఈనెల 2వ తేదీన 'వార్త'లో 'పైప్‌లైన్ పగిలి వృధా అవుతున్న తాగునీరు..!' అన్న శీర్షికన ప్రత్యేక కధనం వెలువడటంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. శుక్రవారం ఆర్‌డబ్ల్యూఎస్ మండల ఏఈ ఫమిదా సిబ్బందితో అక్కడికి చేరుకొని పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులను వాణిజ్య బ్యాంకుల నుండి సహకార బ్యాంకులవైపు మళ్లించండి

-పీఏసీఎస్‌ల ఛైర్మెన్లు వడ్ల షేక్షావలి, బి.తేజోనాధ్, నరేంద్రరెడ్డి

-ఉరవకొండలో ఏడీసీసీ బ్యాంకు 105వ వ్యవస్థాపక దినోత్సవం



సహకార బ్యాంకు 105వ వ్యవస్థాపక దినోత్సవంలో మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ మల్లికార్జునుడు

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** రైతులను వాణిజ్య బ్యాంకుల నుండి సహకార బ్యాంకులవైపు మరల్చి వారికి మెరుగైన సేవలు అందించడానికి అధికారులు, సిబ్బంది పాటుపడాలని ఉరవకొండ, ఆమిద్యాల, కొట్టాలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఛైర్మెన్లు వడ్ల షేక్షావలి, బి.తేజోనాధ్, నరేంద్ర రెడ్డి సూచించారు. పట్టణంలోని స్థానిక ఏడీసీసీ బ్యాంకులో శుక్రవారం బ్యాంకు 105వ వ్యవస్థాపక దినోత్సవం బ్యాంకు మేనేజర్ మల్లికార్జునుడు అధ్యక్షతన ఘనంగా జరుగగా వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తొలుత బ్యాంకు వ్యవస్థాపకులు ఆదిమూర్తిరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళురల్పించిన అనంతరం జరిగిన సభలో బి.తేజోనాధ్, వడ్ల షేక్షావలి మాట్లాడుతూ జాతీయ బ్యాంకులు వా్యపార దృష్టితోనే చేస్తూ నిబంధనలు పెడుతుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు, మహిళలను వాణిజ్య బ్యాంకు నుండి సహకార బ్యాంకువైపు మళ్లించి వారికి మెరుగైన సేవలు అందిస్తే సహకార వ్యవస్థ మరింత బలపడుతుందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సహకారంతో సహకార రంగం మరింత బలోపేతమై ముందుకు సాగుతోందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి 12 గోదాములు మంజూరుకాగా నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునుడు మాట్లాడుతూ సహకార బ్యాంకుకు 28 శాఖలు ఉన్నాయని 5 లక్షల మంది ఖతాదారులతో 1,520 కోట్ల రూపాయలు టర్నోవర్ జరుగుతోందన్నారు. ఉరవకొండ బ్యాంకు ద్వారా 102 ఎస్‌హెచ్‌జీలకు 5.37 కోట్ల రూపాయలు, పంట రుణాలు 43.70 కోట్ల రూపాయలు (ఈ ఏడాది 9 కోట్లు), గోల్డ్‌లోన్లు 3.70 కోట్లు, 10 మందికి 54 లక్షల రూపాయల ట్రాక్టర్ లోన్లు ఇవ్వడం జరిగిందని వివరించారు. మార్చి 15లోగా రుణాలను వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్‌ల ఛైర్మెన్లు, మేనేజర్‌ను సిబ్బంది షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ శ్యామలగౌరి, సూపర్‌వైజర్ గురుప్రసాద్, సహకార సంఘాల సీఈఓలు శిలార్ గౌస్, రాఘవేంద్ర, ఆదినారాయణ, ఎర్రిస్వామి ఖాతాదారులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీకు బడ్జెట్‌లో కోత విధించడం అన్యాయం..!

-మహాత్మా గాంధీ విగ్రహం ముందు సీపీఐ నిరసన



తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పధకంకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గత సంవత్సరంకన్నా 29,400 కోట్ల రూపాయలు కోత పెట్టడం దారుణమని సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున వాపోయారు. నిధుల్లో కోత విధించడం అన్యాయమంటూ పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందుగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పధకానికి గత ఏడాది బడ్జెట్‌లో 89,400 కోట్ల రూపాయలు కేటాయించారని ఈ ఏడాది కేవలం 60,000 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఉపాధిహామీతోపాటు ఆహారభద్రతకు లోటు ఏర్పడేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులను తగ్గించడం, పేదలకు ఉపయోగపడే రాయితీలు అన్నింటిపై 30శాతం కోత పెట్టడం చూస్తే కేంద్ర ప్రభుత్వం పేదలను మోసం చేసిందని స్పష్టమైందన్నారు. బడ్జెట్‌లో నిధులు పెంచాల్సిన ప్రభుత్వం తగ్గించడం చూస్తుంటే ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్ర దాగుందని తెలుస్తోందన్నారు. ఉపాధిహామీ పథకానికి తక్షణం 2.40 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మల్లేష్, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల కార్యదర్శులు తలారి మల్లికార్జున, సుల్తాన్, రమేష్, రైతు సంఘం నాయకులు నాగరాజు, మహిళా సమాఖ్య నాయకులు నూర్జహాన్, వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ నూతన తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్ బాధ్యతల స్వీకరణ

-ఘనంగా సన్మానించిన కార్యాలయ సిబ్బంది, వీఆర్‌ఓలు



బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్‌కు పూలమొక్క అందించి స్వాగతం పలుకుతున్న కార్యాలయ సిబ్బంది

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల నూతన తహశీల్దార్‌గా సయ్యద్ షాబుద్దీన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఉరవకొండ తహశీల్దార్‌గా ఇప్పటివరకు విడపనకల్లు తహశీల్దార్ ఎస్.బ్రహ్మయ్య పూర్తీ అదనపు బాధ్యతలు నిర్వహిస్తుండగా ఆయన స్థానంలో కణేకల్లు సీఎస్‌డీటీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సయ్యద్ షాబుద్దీన్‌ను ఉరవకొండ తహశీల్దార్‌గా పూర్తీ అదనపు బాధ్యతలు అప్పగించారు. రెండు మూడు రోజుల్లో ఆయనకు తహశీల్దార్‌గా పదోన్నతి లభించనుందని సమాచారం. తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్ బాధ్యత స్వీకరణ అనంతరం డిప్యూటీ తహశీల్దార్ గురుప్రసాద్, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ రమేష్‌బాబు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ల్యాండ్ రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మునీంద్రబాబు, సర్వేయర్ రత్నాకర్ సిబ్బంది, వీఆర్‌ఓలు పూలమొక్క ఆయనకు అందించి షాలువాకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## మా భూమిలో దౌర్జన్యంగా ప్లాట్లు వేస్తామంటే చూస్తూ ఊరుకోం..!

- తహశీల్దార్ కార్యాలయం ముందు మైలారంపల్లి దళిత రైతుల ధర్నా



తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త :** భూమిలేని నిరుపేదలమైన మాకు భూ పంపిణీ ద్వారా మంజూరు చేసిన భూమిలో అధికార వైసీపీ నాయకులు దౌర్జన్యంగా అక్రమించుకొని అందులో ఇంటిస్థలాల కోసం ప్లాట్లువేసి అదే గ్రామానికి చెందిన అ గ్రకులాలు, ఇతర కులాల వారికి అంటగడుతామంటే చూస్తూ ఊరుకోమని మండల పరిధిలోని మైలారంపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులు తాయమ్మ, సరస్వతి, మారెక్క, వెంకటమ్మ, శంకరమ్మ తదితరులు వాపోయారు. తమకు అన్యాయం చేస్తున్నారంటూ వారు శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోళనకు నాయకత్వం వహించిన ఎంఆర్‌పీఎస్ తాలుకా అధ్యక్షులు జె.చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్, నియోజకవర్గ అధ్యక్షులు యం.రామాంజినేయులు తదితరులు మాట్లాడుతూ మైలారంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 224-సిలో 58.71 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన భూమిలేని నిరుపేద దళితులకు భూ పంపిణీ కార్యక్రమం కింద మంజూరు చేశారన్నారు. అయితే నేడు అందులో అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంగా ప్లాట్లు వేయడం సరైందికాదని ఆ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలన్నారు. లేనిపక్షంలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ధర్నా అనంతరం తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు యం.రాజు, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి, దళిత రైతుల కుటుంబీకులు పాల్గొన్నారు.

## వక్కలిగ సముదాయ భవనానికి విరాళాల సేకరణ

**అమరాపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆలుదపల్లి గ్రామం నందు వక్కలిగ సముదాయ భవనానికి విరాళాల సేకరణ, సభ్యత్వ నమోదును సంఘం అధ్యక్షులు అనంతరాజు, హాలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి వెళ్లి నిధులు సేకరిస్తున్నారు. సముదాయ భవనం పూర్తి చేయడానికి ప్రతి కుంచిటి వక్కలిగలు కృషి చేయాలని.. తమ వంతు విరాళాలు ప్రకటించి భవన నిర్మాణానికి తోడ్పాటు నందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం నందు కుంచిటి వక్కలిగ సంఘం నాయకులు నరసింహారెడ్డి, లాయర్ రంగనాథ్, కాంతరాజ్, నరసింహప్ప, సర్పంచ్ ఈరన్న, మాజీ సర్పంచ్ పాండురంగప్ప, ఎంపిటిసి కెంచెప్ప, ఉప్పార్లపల్లి శివకుమార్, నాగేంద్ర, జగదీష్, భరత్‌రాజ్, హేంజారప్ప, ఈరన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి సామకోటి ఆర్థికసహాయం



విజయ్‌కుమార్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్న సామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :** ఇటీవల పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పైపల్లికి చెందిన కురుబ విజయ్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్యాక్చరై గాయపడడంతో శ్రీసత్య సాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆయన శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలి ఆసుపత్రి నందు చికిత్స తీసుకొని స్వగ్రామంలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సామకోటి ఆదినారాయణ ఆయన స్వగృహానికి వెళ్ళి మనోధైర్యం కల్పించి రూ.5 వేల మేర ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు కేశాని ఆదినారాయణ, గోకులం వెంకటేష్, దేవరాజ్, జి.సురేష్‌బాబు, జి.రాంప్రసాద్, పి.కమలాకర్, డి.విష్ణు, సి.ఉపేంద్ర, సుధాకర్, వెంకటరాముడు, తదితరులు కురువ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు సంఘీభావంతెలిపిన తెదేపా నాయకులు

**కొత్తచెరువు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త**

తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తచెరువు మండల తెదేపా నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ, జనవరి 27న ప్రారంభమైన ఈ పాదయాత్ర శుక్రవారం 100 కిలోమీటర్ల మేర పూర్తీ చేసుకున్న సందర్భంగా ఈ సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. 400 రోజులకు 4 వేల కిలోమీటర్ల మేర సాగే ఈ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తీ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామకృష్ణ, ఒలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ హరినాథ్ చౌదరి, నాగేంద్రప్రసాద్, సురేష్ నాయుడు, సుబ్బరాయుడు, డ్రైవర్ కేశప్ప, కిరణ్, గోపాల్ రెడ్డి, సుబ్రమణ్యం, పెద్ద మహేష్‌నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యుగళం పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న తెదేపా నాయకులు దృశ్యం

## నేడు గృహసారథులకు శిక్షణ కార్యక్రమం

**కొత్తచెరువు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తచెరువులోని మార్కెట్ యార్డు నందు శనివారం మధ్యాహ్నం 03 గంటలకు గృహ సారథులకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరౌతారని, ఎంపిపి, జెడ్పిటిసి, సర్పంచ్‌లు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ కన్వీనర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని కోరారు.

## నీటికుంటలో మునిగి ఇద్దరు బాలసోదరుల మృతి

- కురుగోడు తాలూకా గుత్తిగనూరులో జరిగిన విషాధఘటన



నీటికుంటలో పడి మృతిచెందిన సోదరులు మణికంత, హర్షవర్ధన్‌లు

**బళ్లారి, ఫిబ్రవరి03, ప్రభాత వార్త ;** కురుగోడు తాలూకా గుత్తిగనూరు గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలు గ్రామానికి సమీపంలో ఉన్న నీటికుంట వద్దకు బహిర్భూమికి వెళ్లిన సమయంలో అదుపు తప్పి పడిపోయి మృతిచెందిన మృదయవిధార ఘటన జరిగింది. దీంతో గ్రామంలో విషాధచాయలు అలుముకోగా, బాలుర కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి. గ్రామంలో అంబాదేవి, గంగాదేవి రథోత్సవం జాతర జరుగుతున్న సంబరంలో జరిగిన ఈ ఘటన గ్రామస్తుల హృదయాలను కలిచివేసింది. గ్రామానికి చెందిన మల్లికార్జున కుమారులైన మణికంఠ(14), హర్షవర్ధన్(09)లు వేరే ఊరిలో విద్యాభ్యాసం చేస్తూ జాతరకు తమ గ్రామానికి చేరుకున్నట్లు, గురువారం మధ్యాహ్నం గ్రామ సమీపంలో గల కుంట వద్దకు వీరిద్దరు బహిర్భూమికి వెళ్లిన సందర్భంలో కుంటలో కాలుజారి పడిపోయి మునిగిపోయారు. వీరితోపాటు వెళ్లిన మరో బాలుడు సురేష్ బాలురు మునిగిపోతుండడాన్ని గమనించి గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల గ్రామస్తులు పరుగున వచ్చి కుంటలో మునిగిన హర్షవర్ధన్‌ను, మణికంతను ఒడ్డుకు తీసుకొచ్చారు. తక్షణమే వారిని ఆస్పత్రికి తరలించగా, అప్పటికే వారు మృతిచెందినట్లు ఆస్పత్రి సిబ్బంది తెలపడంతో గ్రామ ప్రజలు కంటతడిపెట్టారు. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం తెలుసుకుని హుటాహుటిన ఆస్పత్రికి వెళ్లిన కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్, జరిగిన ఘటనకు ప్రగాఢ సానుభూతి తెలిపి మృతిచెందిన బాలుర మృతదేహాలను ఎమ్మెల్యే గణేష్ తన కారులో వారి ఇంటి వద్దకు తీసుకెళ్లారు. కురుగోడు పోలీస్‌స్టేషన్ పోలీసులు కేసు నమోయి చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాలుర తండ్రి మల్లికార్జున, భార్య అనారోగ్యం కారణంగా ఇటీవలే మృతిచెందగా తల్లిలేని లోటు తీర్చుతూ పిల్లలను చదివిస్తున్నట్లు, గ్రామంలో జరిగే జాతర కోసం పిల్లలను గ్రామానికి పిలిపించినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యుల్ని ఎమ్మెల్యే గణేష్ ఓదార్చి, ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.

## సచివాలయ వ్యవస్థతో గ్రామస్వారాజ్యం సాకారమౌతోంది

-కూడేరులో నూతన సచివాలయం, ఆర్బీకేలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



నూతన సచివాలయంను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థతో జాతిపిత మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాకారమవుతోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. కూడేరు మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను శుక్రవారం అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ఆయన రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అవినీతి, అక్రమాలకు తావులేకుండా పారదర్శంగా అందుతున్నాయన్నారు. రాష్ట్రంలోని సచివాలయ వ్యవస్థ, ఆర్‌బీకేలు నేడు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఇతర రాష్ట్రాలు కూడా వాటిని అమలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాయన్నారు. సచివాలయాల్లో 500పైచీలకు సేవలు అందుబాటులో ఉన్నాయని అన్ని శాఖలకు ఒక్కో అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనం, ఎరువులు, పురుగుల మందులు అందించి పండించిన పంటలను కొనగోలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.

## ఇతరులను ఎస్‌టిల్లో చేరిస్తే ఊరుకోం

-బంజారాల సమావేశాన్ని దిగ్విజయం చేద్దాం

-ఎబిఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎబిఎస్‌ఎస్ సంఘం నాయకులు

**పుట్టపర్తి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్రం వచ్చి 75 యేళ్లు గడచినా ఆశించిన స్థాయిలో బంజారా సుగాలీలు అభివృద్ధి చెందిన దాఖలాలు లేవని, ఆల్ ఇండియా బంజారా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్ అన్నారు. శుక్రవారం నాడు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి సాయి ఆరామం నందు విలేకరుల సమావేశంలో ఎబిఎస్ఎస్ నాయకులతో కలసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రంగాలలో వెనుకబడిన ఎస్‌టి తరగతుల వారిని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. 1953 సంవత్సరంలో ఆల్‌ఇండియా బంజార సేవా సంఘం ద్వారా ఎన్నో పోరాటాలు చేసి తమ జాతి కోసం వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. గ్రామ స్థాయి నుండి సంఘం కమిటీలు వెసుకొని తండాల స్థితిగతులు మెరుగుపరుచుకొని గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా కమిటీలు వేసుకొని ముందుకు సాగుతున్నామన్నారు. ఎబిఎస్ఎస్ సమన్వయ కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ, ఈ నెల 5న శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో ఉదయం 10 గంటలకు సాయి ఆరామం వేదికగా బంజారాల కార్యవర్గ సమావేశం, ప్రమాణ స్వీకారం జరుగుతుందన్నారు. జిల్లాలో 544 తండాల నుండి పెద్ద ఎత్తునగిరిజనులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవతం చేయాలన్నారు. ఈ సమావేశానికి పలువురు గిరిజన ప్రజా ప్రతినిదులు, ప్రముఖులు బంజార కుటుంబ సభ్యులు హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కాలేనాయక్, ఆంజనేయులు, అంజినాయక్, రంగానాయక్, రామాంజినాయక్, రంగ్లా నాయక్, రాజేష్ నాయక్ పాల్గొన్నారు.

## బిసిలహళ్లి ఈరన్న దేవస్థానం జీర్ణోద్ధరణకు ఎమ్మెల్యేచే శ్రీకారం



బిసిలహళ్లి ఈరన్నస్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

**బళ్లారి, ఫిబ్రవరి03, ప్రభాతవార్త ;** నగరంలోని 18వ వార్డులో బిసిలహళ్లిలో శ్రీ ఈరన్న దేవస్థానం జీర్ణోద్ధరణకు శుక్రవారంనాడు స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి భూమి పూజ చేశారు. సుమారు రూ.12 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపిన ఎమ్మెల్యే బిసిలహళ్లి గ్రామంలో ప్రజలు ఆరాధ్యదైవంగా కొలుస్తున్న ఈరన్న దేవస్థానం అభివృద్ధికి నగరపాలికె అభివృద్ధి నిధులే కాకుండా తన శాసనసభ్యుడి కోటా నిధుల కింద, సొంత ఖర్చును వెచ్చించి దేవస్థానం అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంలో బీజేపీ నాయకులు తిప్పేరుద్ర, బసవరాజ్, మల్లన్నగౌడ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఉప్పర సమాజం అభ్యర్థులకు ఐదుస్థానాలు కేటాయించాలి

- రాజకీయ ప్రాతినిధ్యం ఉప్పార సమాజానికి కల్పించాలని డిమాండ్



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న కర్ణాటక రాష్ట్ర ఉప్పారమహాసభ ఉపాధ్యక్షుడు సిద్ధేశ్‌కుమార్

**బళ్లారి, ఫిబ్రవరి03, ప్రభాతవార్త ;** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పార సమాజానికి జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు రాజకీయ ప్రాతినిత్యం కల్పించేందుకు ఐదు నియోజకవర్గాలు చొప్పున రాజకీయ పార్టీలు కేటాయించాలని కర్ణాటక రాష్ట్ర ఉప్పార సమాజం మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిద్దేశ్‌కుమార్ తెలిపారు. గురువారం పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో ఉప్పార సమాజానికి చెందిన సుమారు 35 లక్షల జనసంఖ్య కలిగి ఉన్నదని, జనసంఖ్యకు అనుగుణంగా పది విధానసభ క్షేత్రాలు, 1 విధానపరిషత్ సభ్యత్వ స్థానం, ఇద్దరు ఎంపీలుగా ఉండాల్సింది, అయితే ఒక్క చామరాజనగర్‌లో మాత్రమే ఒకేఒక శాసనసభ్యుడు మినహా, ఎక్కడా తమ సమాజానికి చెందిన నాయకులు లేరని పేర్కొన్నారు. ఉప్పార సమాజం రాష్ట్రంలోని 40 నియోజకవర్గాల్లో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపిన ఆయన, రెండు పార్లమెంటరీ నియోజకవర్గాల్లోనూ తమ సమాజం ప్రముఖపాత్ర వహిస్తున్నదన్నారు. రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, ప్రాంతీయ పార్టీలైన జేడీఎస్, కేఆర్‌పీలు అన్ని నియోజకవర్గాల్లో ఉప్పార సమాజానికి చెందిన నాయకులకు టికెట్ ఇవ్వడం ద్వారా రాజకీయ ప్రాతినిత్యం కల్పించాలని, రాజకీయంగా తమ సమాజం నాయకుల్ని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో కర్ణాటక రాష్ట్ర ఉప్పార మహాసభ పదాధికారులు కొలగల్ తిమ్మప్ప, నాగేష్, ఈరన్న, పాండురంగ, సన్నభీమన్న, పంపాపతి తదితరులు పాల్గొన్నారు.

## సంచారజాతుల అభివృద్ధి నిధులను మళ్లించిన ప్రభుత్వం

- ఇంతకంటే మోసం ఉన్నదా అని ప్రశ్నించిన నాయకులు



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న సంచారజాతుల మహాసభ నాయకులు రంగయ్య, సుబ్బన్న, రమణప్ప తదితరులు

**బళ్లారి, ఫిబ్రవరి03, ప్రభాతవార్త ;** స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు గడిచినా నేటికీ సంచారతెగలు, ఆదివాసీ సముదాయాలకు చెందిన వేలామంది ప్రజల జీవనం కడుదయనీయంగా ఉన్నదని ఇటువంటి సందర్భంలో పొట్టకూటి కోసం దిననిత్యం శ్రమిస్తున్నా సంచార జాతుల సముదాయాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి, తిరిగి ఆ నిధులను ప్రభుత్వం ఉపసంహరించుకున్నదని సంచారజాతుల మహాసభ నాయకులు రమణప్పభజంత్రీ, డి.రంగయ్య, సుబ్బన్నలు ఆరోపించారు. శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన వారు ప్రభుత్వం చేసిన ఈ అనాలోచిత చర్య కారణంగా తమ సంచారజాతుల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇంతకంటే మోసం ఉన్నదా? అని ప్రశ్నించారు. 2021-22 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ సంచార, ఆదివాసీ విముక్త జాతుల సముదాయాల ప్రజల గృహవసతి యోజను కేటాయించిన రూ.250 కోట్లు, 2022-23లో రూ.300 కోట్లు నిధులను ఇతర సముదాయాల వసతి యోజనల పనులకు బదిలీ చేశారని ఆరోపించారు. సంచారజాతుల ప్రజలకు చేసిన అతిపెద్ద మోసమని, శోషితుల వ్యతిరేకధోరణిని అనుసరిస్తున్న ప్రభుత్వపు ఈ చర్య సరికాదని తెలిపిన వారు, దీనిపై జిల్లాధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు ఫిర్యాదు చేశామని, రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని, అన్ని రంగాల్లో వెనకబడి ఉన్న సంచారజాతుల సముదాయాల ప్రజలహక్కును ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా లాక్కొన్నదని, రాష్ట్రవ్యాప్తంగా ఈ అంశంపై తీవ్ర ప్రతిఘటన చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో సంఘం పదాధికారులు డి.రామయ్య, ఎర్రిస్వామి, లక్ష్మన్న, మల్లికార్జున, మునియమ్మ, రుద్రప్ప, రామంజిని, హుచ్చప్ప, మంజునాథ్ పాల్గొన్నారు.

## ఎస్.కె.రిక్రియేషన్ క్లబ్ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

-కార్యదర్శిగా వి.శివప్ప, ఉపాధ్యక్షుడిగా రేగటి నాగరాజు



క్లబ్ కార్యదర్శి వి.శివప్ప



ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ కరిబసవస్వామి రిక్రియేషన్ క్లబ్ నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టింది. గత నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్త పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైందని క్లబ్ వర్గాలు తెలిపాయి. క్లబ్ కార్యదర్శిగా వి.శివప్ప, ఉపాధ్యక్షుడిగా రేగటి నాగరాజు, సహ కార్యదర్శిగా కె.ఇర్షాద్ ఎన్నికై బాధ్యతలు చేపట్టారు. నూతన కమిటీ కార్యనిర్వాహక సభ్యులుగా పి.చంద్రశేఖర్‌గౌడ్, ఆర్.వి.సాగర్, సి.రవీంద్రనాధ్, టి.శ్రీరాములు, ఎ.రఘు కొనసాగనున్నారు.

## మైకో బ్యాక్టీరియా లెప్రే వల్ల కుష్టు వ్యాధి

-వై.రాంపురం జెడ్పీ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం



వై.రాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మైకో బ్యాక్టీరియా లెప్రే అనే సూక్ష్మజీవివల్ల కుష్టు వ్యాధి వస్తుందని పి.కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ అనికేత్, లక్ష్మి చందన పేర్కొన్నారు. మండల పరిధిలోని వై.రాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్థులపట్ల వివక్ష చూపవద్దన్నారు. కుష్టు వ్యాధిగ్రస్థులు క్రమం తప్పకుండా వైద్యులు సూచించిన మందులు ఎండీటీ వాడితే పూర్తిగా నయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భావన, సూపర్‌వైజర్లు చౌడప్ప, నాగరత్నమ్మ, ఆరోగ్య సహాయకులు ప్రసాదరావు, ఏఎన్ఎం రాధిక, ఎంఎల్‌హెచ్‌పీ తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు నెరవేర్చుటకు కృషి చేద్దాం- డి.ఎల్.డి.ఓ శివారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ


సమావేశానికి హాజరైన కార్యదర్శులు

**బత్తలపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు నెరవేర్చుటలో ముఖ్యమైన 8సూచికలను అందరం అనుసరించి, వాటిని పూర్తయ్యేందుకు కృషి చేద్దామని డిఎల్డిఓ శివారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కొరకు నిర్దేశించిన 8 సూచికలపై వర్క్, అవగాహన కార్యక్రమం ఎంపిడిఓ సాయిమనోహర్ అధ్యక్షతన నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, గ్రామసంఘం లీడర్లు హాజరయిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా డిఎల్డిఓతో పాటు ఏఎస్ఓడబ్ల్యూ లక్ష్మీనరసింహ శర్మ, ఏపిఎం సుదర్శనరాజులు ముఖ్య అతిథులుగాహాజరై అవగాహనకల్పించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు నెరవేర్చేందుకు ప్రభుత్వం 8 సూచికలను గుర్తించిందన్నారు. వాటిలో భవిష్యత్తు తరాల సమిష్టి ఆరోగ్యం, విద్య, వైద్యం, పాఠశాలలలో మౌళికవసతుల కల్పన, చిన్నపిల్లల ఆరోగ్యం, పౌష్టిక ఆహారం వారి ఎదుగుదల, గర్భిణి, బాలింతల ఆరోగ్యం ముఖ్యమైనవి అన్నారు. వీటి ఆమలకు అందరూ క్రమం తప్పక కృషిచేయాలన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైసీపీ 175 స్థానాల్లోనూ విజయం సాధిస్తుంది..!

-ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


కదరకుంట గ్రామంలో లబ్ధదారులకు బ్రోచర్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 175 స్థానాల్లో విజయం సాధిస్తుందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం కదరకుంట గ్రామంలో శుక్రవారం జరిగిన గడప గడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించే బ్రోచర్లను లబ్ధిదారులకు పంపిణీ చేసి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్‌పట్ల ప్రజలు అత్యంత విశ్వాసంతో ఉన్నారని మరోసారి ఆయన సీఎం కావడం ఖాయమన్నారు. టీడీపీ ఇతర ప్రతిపక్షాలు వారి అనుకూల మీడియాను అడ్డుపెట్టుకొని ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. లోకేష్ లాంటివాళ్లు ఎంత మంది ఎన్ని పాదయాత్రలు చేసినా జగనన్న, వైసీపీను ఏమీచేయలేరన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పెన్నహోబిళంలో ఒక ద్విచక్రవాహనానికి నిప్పు, మరొక ద్విచక్రవాహనం చోరి

-బాధితుల పిర్యాదుతో దర్యాప్తు చేస్తున్న పోలీసులు


ద్విచక్రవాహనాన్ని తగలబెట్టిన దృశ్యం


ద్విచక్రవాహనాన్ని దొంగలు తోసుకెళుతున్నట్లు సీసీ కెమెరాలో రికార్డు అయిన దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో దొంగలు ఒక ద్విచక్రవాహనానికి నిప్పు పెట్టగా, మరొక ద్విచక్రవా హనం ఎత్తుకెళ్లారు. బాధితులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...చిన్నముష్టూరు గ్రామానికి రామన్న అనే వ్యక్తి తన ఫ్యాషన్ ప్రో ద్విచక్రవాహనంలో పెన్నహోబిళానికి రాగా పెట్రోల్ అయిపోవడంతో ఉత్తర ద్వారం ఆర్చ్‌వద్ద వాహనంనిలిపి పనిమీద అనంతపురం వెళ్లి వచ్చి వాహనం కోసంచూడగా అది కనిపించలేదని సమాచారం. ఇద్దరు దొంగలు గురువారం రాత్రి ద్విచక్రవాహనాన్ని చాకచక్యంగా లాక్‌తీసి తోసుకొంటూ వెళ్లి అది స్టార్ట్ కాకపోవడంతో అనంతపురం రోడ్డులోని నీళ్ల ట్యాంక్‌వద్ద నిప్పు పెట్టి వెళ్లినట్లు తెలుస్తోంది. మరొక ఘటనలో పెన్నహోబిళానికే చెందిన చిరు వ్యాపారి వెంకటేష్ తనయుడు లోకేష్‌కు చెందిన ద్విచక్రవాహనం ఎఫ్‌జెడ్‌ను కూల్ డ్రింక్ షాపు వెనుక నిలిపి ఉంచగా ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. ఇరువురు బాధితులు ది ్వచక్రవాహనాల రికార్డులతో పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాధ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది. కాగా దొంగలు ద్విచక్రవాహనాన్ని తోసుకొంటూ వెళుతున్న దృశ్యాలు ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరాల్లో రికార్డు కాగ వాటి ఆధారంగా దొంగలను గుర్తించడానికి పోలీసులు యత్నిస్తున్నారు.

## ఎడిసిసి బ్యాంకు 105వ వార్షికోత్సవం

**గుడిబండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎడిసిసి బ్యాంకులో బ్యాంకు 105వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు వ్యవస్థాపకులు ఆదిమూర్తిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి బ్యాంకు సిబ్బంది, ఖాతా దారులు నివాళులు అర్పించారు. ఈ క్రమంలో మేనేజర్ గోపాల్‌రెడ్డి, సీఈఓ రాజన్న మాట్లాడుతూ.. అనంతపురంజిల్లా సహకార బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తోందని ఖాతా దారులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే పంట రుణాలు తీసుకున్న రైతులు ఈ నెల 27వ తేదిలోపు పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని, లేదంటే ప్రభుత్వం అం దించే రాయితీలకు అనర్హులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరాపురం సింగిల్ విండో అధ్యక్షులు చిక్కన్న, ఎడిసిసి బ్యాంకు మేనేజర్ గోపాల్‌రెడ్డి, సిఈఓ రాజన్న, గురుమూర్తి, అసిస్టెంట్ మే నేజర్ కృష్ణానాయక్, వేణు, శివన్న, తిమ్మరాజు తదితర బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## బాధితులకు బాసటగా నిలిచిన పోలీసులు

**అమరాపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రంగాపురం గ్రామం నందు ట్రాక్టర్ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన కె. శివరం స్వారక్కకు మడకశిర సిఐ సురేష్‌బాబు, అమరాపురం ఎస్ఐ వెంకటేశ్వర్లు బాసటగా నిలిచినట్లు బాధితులు తెలిపారు. రెండు రోజులుగా రైతు బూత రాజు ఇంటి వద్ద బాధితురాలు తనకు పరిహారం అందజేయాలని నిరసన తెలియజేస్తున్న వార్తా దిన పత్రికలో ప్రకటనలో వెలువడడంతో సంబంధిత పోలీసు అధికారులు సత్వరమే బాధితురాలకు న్యాయం చేయటానికి పునుకున్నట్లు శివరం గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఎస్ఐ స్పందించి స్థానిక సిబ్బంది ద్వారా బాధిత కుటుంబ వివరాలు సేకరించినట్లు తెలిపారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌కు భూమి పూజ

- భూమిపూజ చేసిన ఎమ్మెల్యే, పాల్గొన్న డిఈ


మాట్లాడుతున్న డిఈ భూపతి

**అగళి, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త :** మండల పరిధిలోని రామనపల్లి గ్రామ పొలంలో నాలుగు కోట్ల అంచనా వ్యయంతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు లో ఓల్టేజి సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్న ఉద్దేశ్యంతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. భూమి పూజ కార్యక్రమానికి హాజరైన డీఈ భూపతి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ ఏడు వర్షాలు భాగా కురిసి భూ గర్భ జలాలు పెరిగి అందుకు రైతులు విద్యుత్ సర్వీసులకు డిమాండ్ పెరిగిందని, 2001 సంవత్సరంలో అగళి సబ్ స్టేషన్ నిర్మాణం జరిగిందని, ఆ సబ్ స్టేషన్‌కు లోడ్ అధికమై తరచూ విద్యుత్ అంతరాయం, లో ఓల్టేజి, ట్రాన్స్‌ఫార్మర్లు కాలడం, బంపర్లు కట్ అవడం లాంటివి జరగకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో సబ్ స్టేషన్ మంజూరు అయినట్లు తెలిపారు. అగళి సబ్ స్టేషన్‌పై ఉన్న విద్యుత్ భారాన్ని రామనపల్లికి మార్చడం వల్ల నాణ్యమైన విద్యుత్‌ను రైతులకు అందించ వచ్చన్నారు. పగటి పూట రైతులకు 9 గంటల విద్యుత్ అందాలంటే సబ్ స్టేషన్ నిర్మాణం తప్పనిసరి అన్నారు. హెచ్‌డి హళ్లి సబ్ స్టేషన్‌లో ఆటోమేటిక్ పవర్ బ్యాంకును 16 లక్షలు ఖర్చు పెట్టి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా మండలానికి 13 కోట్ల విలువైన ట్రాన్స్‌ఫార్మర్లు, దానికి సంబంధించిన మెటీరియల్‌ను అందజేస్తామన్నారు. ఇప్పటికే అందులో 9.24 కోట్లు ఇప్పటికే అందినట్లు తెలిపారు. హెచ్‌విడిఎస్ పథకం వల్ల ఇద్దరు రైతులకు ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వల్ల ప్రస్తుతం విద్యుత్ చౌర్యం జరగదన్నారు. అవసరమైతే మండలంలో పరిశీలించి 132 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి కూడా కృషి చేస్తామన్నారు. అగళి మండానికి గతనెల 66 ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేశామని, మరో 86 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇదంతా రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడం కోసమే అన్నారు. వీరి వెంట ఏడి ప్రసాద్, శ్రీనివాస్‌చౌదరి, విద్యుత్ సిబ్బంది, వైకాపా నాయకులు ఉన్నారు.

## పిఎసిఎస్ రైతులకు మంచి సేవలు అందించింది - మాజీ బ్యాంకు మేనేజర్

**అగళి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పిఎసిఎస్ (సింగిల్ విండో) బ్యాంకు ఆవరణంలో బ్యాంకు స్థాపించి 105 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమానికి మాజీ సర్పంచు, బ్యాంకు మేనేజర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కల్లప్ప మాట్లాడుతూ.. సింగిల్ విండో బ్యాంకు ప్రారంభమై 100 ఏళ్లు దాటిందని బ్యాంకు స్థాపించినప్పటి నుంచి రైతులకు సేవలు అందించిందని రాబోవు రోజుల్లో కూడా మరిన్ని మెరుగైన సేవలను రైతులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు శివన్న, బ్యాంకు మేనేజర్లు, రైతులు హాజరయ్యారు.

## ముఖ్య కార్యదర్శి పర్యటన సమాచారంతో పరుగులు తీసిన ఉపాధ్యాయులు

**మడకశిర టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి మడకశిర నియోజకవర్గంలో పర్యటిస్తున్నారన్న సమాచారం రావడంతో ఉపాధ్యాయులు పరుగులు తీసి పాఠశాలకు వెళ్లడం జరిగింది. మడకశిర నియోజకవర్గం సరిహద్దు ప్రాంతమైన కర్ణాటక ప్రాంతానికి ఆనుకుని ఉండటంతో ఈ ప్రాంతంలోని అగళి, రొళ్ల అమరాపురం, గుడి బండ, మడకశిర మండలాలలో పని చేయుచున్న ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా వెళ్లడం లేదని సమాచారం అతనికి చేరడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నాడునేడు కింద వివిధ పాఠశాల రూపురేఖలు మార్చడానికి లక్షలాది రూపాయలు నిధులు మంజూరు చేయడం జరనిగంది. ఆ పనులు నాణ్యతగా జరుగుతున్నాయా లేదా అన్నది తెలుసుకోవడానికి సైతం వస్తున్నట్లు సమాచారం. దీంతోపాటు పాఠశాలలో ఉపాధ్యాయులు పనితీరు మధ్యాహ్నన భోజనం నాణ్యత, విద్యా దీవెన కానుకలు, ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్, టీచింగ్ డైరీతోపాటు కస్తూర్బా పాఠశాలల్లో, మోడల్ స్కూళ్లో, మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు, భోజన నాణ్యత అక్కడి ఉపాధ్యాయులు పనితీరు గురించి పరిశీలించి తెలుసుకోవడానికి శుక్రవారం పర్యటిస్తారని సమాచారం రావడంతో ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు హాజరు కావడానికి ఇబ్బందులు పడి పరుగులు తీశారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పని చేయుచున్న చాలా మంది ఉపాధ్యాయులు స్థానికంగా నివాసం ఉండకుండా హిందూపురం, అనంతపురం పెనుకొండ ప్రాంతాల నుంచి ప్రతిరోజు వచ్చి వెళ్తున్నారు. అక్కడి నుంచి వచ్చే ఉపాధ్యాయులు సమయానికి హాజరు కావడం లేదన్న సమాచారం సైతం అతనికి చేరడంతో దీనిని పరిశీలించడానికి అతని విచ్చేస్తున్నట్లు సమాచారం రావడంతో ఉపాధ్యాయులు పరుగులు తీశారు. అయితే శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి పర్యటన కొద్దిగా మార్పులు జరిగిందని సమాచారం రావడంతో ఉపాధ్యాయుల కాస్త ఊపిరి పీల్చుకున్నారు. శుక్రవారం రాత్రి మడకశిర రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో బస చేసి శనివారం నియోజకవర్గంలో పర్యటిస్తారని ఆయా మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చి విధులు సక్రమంగా నిర్వహించుకోవాలని సమాచారం ఇవ్వడంతో ఉపాధ్యాయులు సైతం ముందు జాగ్రత్త పడినట్లు తెలిసింది. ఏది ఏమైనా ముఖ్య కార్యదర్శి పర్యటనతో సకాలానికి ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరు కావడంతో పాఠశాల వేళలు ఏమైనా మార్పు చేశారా అంటూ గ్రామాలలో ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. అంతేకాక ప్రభుత్వ జూనియర్ కళాశాలల పర్యవేక్షణ సైతం పాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉండడంతో కళాశాలలో పనిచేసే సిబ్బంది అధ్యాపకులు కూడా కాస్త ఆందోళన చెందారు.

## వీరమల్లమ్మ, మాతంగమ్మ విగ్రహ ప్రతిష్టాపనలు, కలిశ స్తాపన

- తల్లిదండ్రులే దేవుళ్లు.. వెంకటప్పయ్య వడియార్ ఓంకార్ స్వామీజీ


మాతంగమ్మ దేవతను ప్రారంభించిన స్వామీజీలు, పురోహితులు

**అగళి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామంలో శ్రీ వీరమల్లమ్మ, మాతంగమ్మ విగ్రహ ప్రతిష్టాపనలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గత మూడు రోజులుగా పురోహితులు నంబ్రహ్మణ్యశాస్త్రి, రఘుశాస్త్రి, వైభవ్ శాస్త్రి బృందం హోమాలు, పూజలు మహిళలతో కళశాలను ఏర్పాటు చేయించి పూజలు చేయించారు. మూడు రోజులుగా ఘనంగా ఈ శాస్త్రుల బృందం పూజలు, హోమాలు, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. నూతనంగా విగ్రహాలను ఏర్పాటు చేయడంతోపాటు దేవాలయాలను నిర్మించారు. కళశాలను స్థాపించారు. ద్వజస్థంభాలను ఏర్పాటు చేశారు. నవగ్రహ పూజలను నిర్వహించారు. పెద్ద ఎత్తున వివిధ రకా లపూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. పూజా కార్యక్రమం మహా మంగళ హారతి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీలు మాట్లాడుతూ.. దేవతలు ఎక్కడో లేరని దేవుళ్లు ఎక్కడో లేరని మనతల్లిదండ్రులే దేవుళ్లని రోజు తల్లిదండ్రులను పూజించాలన్నారు. మన పెద్దలు మృతి చెందిన అనంతరం వారి సమాధులకు పూజలు నిర్వహిస్తారు కదా వారే దేవుళ్లని, తల్లిదండ్రులకు మించిన దైవం లేదన్నారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి దైవ కార్యక్రమాలు చేయడం మంచి దన్నారు. టిడిపి నాయకుడు మాజీ సర్పంచు చంద్రప్ప మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి గ్రామంలో దేవాలయాలు నిర్మించి ప్రతిష్టించడం గొప్ప విషయమన్నారు. భక్తి భావం పెరిగితే హింసకు తావు ఉండదని, ప్రశాంతమైన జీవనం గడపవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార స్వామి జడ్పిటిసి ఉమేష్, సర్పంచు లక్ష్మమ్మ, లింగరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే


ఫ్లకార్డులతో మద్దతు తెలుపుతున్న తేదేపా నాయకులు

**మడకశిర ఫిబ్రవరి 03 ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర శుక్రవారంతో 100 కిలోమీటర్లు పూర్తి చేసుకొన్న సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ ఆధ్వర్యంలో ఫ్లకార్డులతో యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు ఎల్లోటి ఆదినారాయణ, రాష్ట్ర వక్కలిగ కన్వీనర్ పాండురంగప్ప, జిల్లా కార్యదర్శి రవిభూషణ్, కిష్టప్ప, టిడి పల్లి మంజునాథ్, అచ్చంపల్లి రమేష్, పత్తికుంట నరేష్, రామన్న,శివ ఈశ్వర్‌సాగర్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగిగా ఆయన సేవలు అభినందనీయం


పదవీవిరమణచేసిన విఆర్‌ఒకు సన్మానం చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** గ్రామరెవెన్యూ అధికారిగా వెంకటేశ్వర్లు తన విధి నిర్వహణలో చిత్తశుద్ధితో చేసిన సేవలు అభినందనీయమని తహశీల్దార్ మహబూబ్‌బాష పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛంధంగా పదవీవిరమణ పొందిన వెంకటేశ్వర్లును రెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ హాజివలి, భూ సర్వే డిప్యూటి తహశీల్దార్ లత, ఆర్ఐ సందీప్, విఆర్‌ఒలు, విఆర్ఎలు, వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నివారణ సులభతరం


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ప్రస్తుత ఆధునిక వైద్యపరిజ్ఞానం ద్వారా కుష్టువ్యాధిని సులభతరంగా నివారించుకోవచ్చని రోగులు ఆందోళన పడాల్సిన అవసరం లేదంటూ డాక్టర్ దేవేంద్రనాయక్ పేర్కొన్నారు. మండలంలోని కరిడికొండ గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా స్పర్శ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యాధి లక్షణాలను వాటి నివారణను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీదేవి, సోనాబాయి, రామకృష్ణ, ఓబులమ్మ, రామలక్ష్మి, మహాలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

- సబ్‌రిజిస్ట్రార్ షామీర్‌బాష


రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** అపోహలు మాని రక్తదానం చేయడం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని గుంతకల్లు సబ్‌రిజిస్ట్రార్ ఎన్.షామీర్‌బాష అన్నారు. శుక్రవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక శ్రీవివేకానంద ఎంసిఎ, ఎంబిఎ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ముప్పులేదని రక్త_దానం చేయడానికి ముందుకు రావాలన్నారు. ప్రాణాపాయస్థితిలో వున్న వారికి రక్తదానం చేయడం వల్ల వారికి పనర్‌జన్మ ఇచ్చిన వారమవుతామన్నారు. ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణం పోస్తుందన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందచేశారు. గుంతకల్లు ప్రభుత్వాసుపత్రి బ్లడ్‌బ్యాంక్ యాజమాన్యం విద్యార్థుల నుండి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్, కళాశాల కరస్పాండెంట్ ఓంకారప్ప, ప్రిన్సిపాల్ హనుమాన్‌ప్రసాద్, అధ్యాపకులు మదన్‌గోపాల్, హైకోర్టు న్యాయవాది కోరి చంద్రశేఖర్, ప్రభుత్వాసుపత్రి బ్లడ్‌బ్యాంకు వైద్యులు వంశీకృష్ణ, పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

- రౌండ్‌టేబుల్ సమావేశంలో విపక్షపార్టీల నేతలు


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ఒక్క అవకాశం పేరుతో వైకాపా వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ఐక్యంగా ఉద్యమించి కాపాడుకోవాలని విపక్షపార్టీల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సొంతింటి కోసం లబ్దిదారుల ఘోషపై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విపక్షనేతలు మాట్లాడుతూ జగనన్న ఇంటి కోసం ప్రభుత ్వం ఇస్తున్న లక్ష 80 వేలు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేవలం 44 గజాలతో ఇస్తున ్న ప్లాట్ల వల్ల లబ్దిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పట్టణాల్లో ఒకటిన్నర సెంటు ్ల, గ్రామాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల పట్టాలు ఇచ్చామని చెబుతున్న వైకాపా వాటిలో పది శాతంకూడా ఇంటి నిర్మాణాలు జరగలేదన్నారు. అధికారులు ఎంత వెంటబడినా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల నిర్మాణాలు సాగడంలేదన్నారు. అలాగే పట్టణంలో 6 వేల పట్టాలు ఇచ్చామని అధికార గణాంకాలు చెబుతున్నాయన్నారు. అయితే ఇంకా క్షేత్రస్థాయిలో లబ్దిదారులు మిగిలి వున్నారన్నారు. వారికి వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ ప్రజావ ్యతిరేక విధానాలకు బుద్ధి చెప్పాలంటే ప్రతిపక్షాలు ఏకతాటిపై నడవాలన్నారు. ప్రజా సమస్యలపై గొంతు ఎత్తకుండా జిఒ నెంబర్-1 తెచ్చి నియంత పాలన చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబు తారన్నారు. జెండాలు వేరైనా అజెండా ఒక్కటై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్, టిడిపినాయకులు కెసి హరికుమార్, వెంకటశివుడుయాదవ్, టిడిపి పార్లమెం ట్ డాక్టర్ సెల్‌అధ్యక్షురాలు డాక్టర్‌పత్తి హిమబిందు, కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ప్రభాకర్, బిఎస్‌పినాయకులు శ్రీనివాసరాజు, సంచారజాతుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్ర స్వామి, నాయకులు రాముర్ రాయల్, గోపినాథ్, జైభీంపార్టీ నాయకులు రాజేష్, సిపిఐ నాయకులు మురళీకృష్ణ, గౌస్, పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైనవైద్యసేవలు అందించాలి-ఎమ్మెల్యే


ఆసుపత్రిని ఎమ్మెల్యే వైవిఆర్ ప్రారంభిస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** లాభాపేక్షతో నిమిత్తం లేకుండా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు యాజమాన్యం కృషి చేయాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక అనంతపురం రోడ్డులో శుక్రవారం మాతృశ్రీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వైద్యసేవలు స్థానికంగా లభించడంవల్ల అర్బన్‌తో పాటు మరో నాలుగు మండలాల ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో వుంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవీంద్ర, వైకాపా గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్‌ఛైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, పామిడి ఎంపిపి మురళీమోహన్‌రెడ్డి, వైకాపా జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, సివి రంగారెడ్డి, డాక్టర్ నాగేంద్ర, షఫి, వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, గుంతకల్లు మున్సిపల్‌వైస్‌ఛైర్మన్ నైరుతిరెడ్డి, కౌన్సిలర్లు వాల్మీకి శివ, ఫారుక్, వరదరాజులు, రమణ, గుత్తికోట విజయభాస్కర్, వైద్యులు ప్రశాంత్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా 18వ జాతీయ ఉపాధి హామీ వార్షికోత్సవ వేడుకలు


సీల్డ్‌ను అందజేస్తున్న దృశ్యం

**అమరాపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఏంపిపి కార్యాలయం నందు ఘనంగా జాతీయ ఉపాధి హామీ పథకం 18వ వార్షికోత్సవ వేడుకలు గురువారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి కెంకెర ఈరన్న, జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైఎస్ ఎంపిపి కృష్ణమూర్తితోపాటు ఎంపిడిఓ మునిస్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా 2021-22 సంవత్సరంలో ఉపాధి హామీ నందు సక్రమంగా విధులు నిర్వహించిన టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లను సత్కరించారు. ఈ సందర్భంగా సంబంధిత టెక్నిల్ అసిసె ంట్లకు ప్రజా ప్రతినిదుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఏపిఓ ఎడ్రి, జేఈ జగదీష్, టెక్నికల్ అసిస్టెంట్లు తిరుమలగౌడ్, స్వాతి, హనుమంతరాయప్ప, గంగప్పలతోపాటు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. హేమావతి సర్పంచ్ తిప్పేస్వామి, అమ్రేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని హేమావతి గ్రామ పంచాయతీ పరిధిలో గుణేహళ్లి గ్రామంలో దొడ్డిరప్ప రైతు పొలంలో పనులు చేస్తున్న కూలీలు 18వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా టెక్నికల్ అసిస్టెంట్లు తిరుమలగౌడ్, ఫీల్డ్ సిస్టెంట్లు ఓబులేసుల సమక్షంలో కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నీరుపేద కూలీలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని కూలీలు ఈ సందర్భంగా తెలిపారు.


కూలీలతో కక్ కట్ చేస్తున్న దృశ్యం

## పాఠశాలలను పర్యవేక్షించిన ఎంఈవో


కేజీబీవీ విద్యార్థులతో ముఖా ముఖి

**అమరాపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హేమావతి బిసి కాలనీ పాఠశాల, హేమావతి మెయిన్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈవో సత్యనారాయణ శుక్రవారం పర్యవేక్షించారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజనం మెనూను పరిశీలించడంతోపాటు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వంట సామాగ్రిని నాణ్యతను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం ఏవిధంగా ఏజెన్సి నిర్వాహాలు సక్రమంగా అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పది తరగతి విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్ , డైరీలు సిలబ్‌తోపాటు విద్యార్థుల నోటు పుస్తకాలు వర్క్ బుక్ లను పరిశీలించారు. ప్రభుత్వం అందించిన 8వ తరగతుల విద్యార్థుల ట్యాబుల వినియోగం, నాడు నేడు పనుల పురోగతిని పరిశీలించారు. కస్తూర్బా పాఠశాల ఎస్ఓ లతశ్రీ సమక్షంలో బాలికలతో పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్యా బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం నందు సంబంధిత ప్రధానోపాధ్యాయులు వలస శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

## ఎరువుల దుఖనాలను ఆకస్మికంగా తనిఖీ


రికార్డులను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు ఏడీ

**రొద్దం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని నరసింహా ట్రైడర్స్ ఓంశ్రీ సాయి ట్రేడర్స్‌ల తదితర ఎరువుల దుఖానాలను శుక్రవారం విజిలెన్స్ విభాగం వ్యవసాయాధికారి వాసు ప్రకాష్, విజిలెన్స్ విభాగం సబ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణయ్య, మండల వ్యవసాయ అధికారి నివేదిత, విస్తరణ అధికారి అంజాద్ లు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. డిఏపి ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిర్ధారించి రెండు ఎరువుల దుకాణాలలో ఉంచిన రూ. 3, 10, 500 ల రూపాయల విలువ చేసే డిఏపి 11. 5 టన్నుల స్టాక్‌ను సీజ్ చేయడం జరిగిందని. తదుపరి చర్యల నిమిత్తం జాయింట్ కలెక్టర్ కోర్టుకు మండల వ్యవసాయ అధికారి 6ఏ కేసు పెట్టడం జరిగింది. ఎరువుల దుఖానాల్లో ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని దుఖానాల యజమానులను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరయ్య, కానిస్టే బుల్ జనార్ధన్ లు పాల్గొన్నారు.

## సికెపల్లి మండలం ఎంపిపిగా మజ్జిగ అంజలి

**చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు చెన్నేకొత్తపల్లి మండల ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం చెన్నేకొత్తపల్లి మండల అధ్యక్షురాలుగా మజ్జిగ అంజలి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మజ్జిగ అంజలి మాట్లాడుతూ.. ముందుగా అధ్యక్షులుగా చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మండల అభివృద్ధికి తన శాయాశక్తుల కృషి చేస్తానని అందరితో కలిసి మెలసి పని చేసే మండల అభివృద్ధి కొరకు అలాగే జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి మైలాపురం గోవిందరెడ్డి, కన్వీనర్ గంగిరెడ్డి నర్సిరెడి ,డ వైస్ ఎంపిపి వసల గాయత్రి నరసింహారెడ్డి, ఎంపిటిసిలు నాగేశ్వరరెడ్డి, శెట్టిపి ఉషారాణి, గొల్ల కేసన్న, గంగమ్మ, జ్యోతి, రాములమ్మ, రామాంజినమ్మ, రాదమ్మ, వెంకటరెడ్డి, కోటగంగమ్మ, కోఆప్షన్ మెంబర్ షామీర్ బాషా, మండలంలోని సర్పంచులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు అలాగే అధికారులు పాల్గొన్నారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపిపి మజ్జిగ అంజలి

# అంతరాష్ట్ర పశువుల దొంగల ముఠాగుట్టును రట్టు చేసిన ఓడిసి పోలీసులు

## - ఇద్దరు దొంగలు అరెస్ట్ మరో ముగ్గురు పరారీ - ప్రధాన రహదారిలో ఉన్న పశుసంపదే ఈ దొంగల టార్గెట్ - రేయింబవళ్లు శ్రమించి కేసును చేదించిన నల్లమాడ సిఐ, ఓడిసి ఎస్సై

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : పాడిపశువులపైన కన్నేసి అర్ధరాత్రి వేళ మాటువేసి వాటిని దొంగలించి దర్జాగా వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న అంతరాష్ట్ర పశువుల దొంగల ముఠా గుట్టును నల్లమాడ సిఐ నిరంజన్‌రెడ్డి, ఓడీచెరువు ఎస్సై గోపిలు రట్టు చేశారు. ఈ పశువుల దొంగతనాలపై శుక్రవారం నల్లమాడ సిఐ, ఓడిసి ఎస్సైలు విలేకరుల సమావేశంలో పలు ఆసక్తికరమైన సంఘటనలు వెల్లడిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల గాజుకుంటపల్లి వద్ద ఒక ఆవు, వేమారెడ్డిపల్లి వద్ద మరో ఆవు దీ ంతో పాటు కదిరి మండలం ముత్యాల చెరువు వద్ద రెండు ఆవులను దొంగిలించిన ఇద్దరు ముద్దాయిలను సున్నంపల్లి క్రాస్ వద్ద ఆరెస్టు చేశామన్నారు. మరో ముగ్గురు ముద్దాయిలు పరారీలో ఉన్నారన్నారు. ముద్దాయి ఫైరోజ్ అనే వ్యక్తి కర్నాటక రాష్ట్రం బైరాంపురం, మరోవ్యక్తి సోహెల్ సర్జాపూర్ గ్రామానికి చెందిన వాడు కాగా పరారీలో ఉన్న మరో ముగ్గురు ముద్దాయిలు అడిగరకళహల్లి గ్రామానికి చెందిన వారు అన్నారు. వీరు గత ఏడాది సెప్టంబర్ నెలలో ఓడీచెరువు మండలం దాదిరెడ్డిపల్లి వద్ద రెండు కోడేదూడలు, మిట్టపల్లి వద్ద ఒక ఆవును దొంగలించారన్నారు. కాగా నేడు వారి వద్ద నుండి రూ 125000 నగదుతో పాటు రెండు మొబైల్ ఫోన్లు, గత గురువారం రాత్రి నాలుగు ఆవులను దొంగలించగా వాటి విలువ రూ210000 విలువ చేస్తాయని ఆ ఆవులను ప్రస్తుతం తాము స్వాధీనం చేసుకున్నామన్నారు.

అంతరాష్ట్ర పశువుల దొంగల కేసును సవాల్‌గా స్వీకరించాం : సిఐ, ఎస్సైలు

కరువుకు నిలయమైన ఓడీచెరువు మండలంలో అత్యధిక శాతం రైతులు వ్యవసాయం మీదే ఆధాపడి జీవిస్తున్నారని నల్లమాడ సిఐ నిరంజన్‌రెడ్డి, ఓడీచెరువు ఎస్సై గోపిలు తెలిపారు. దీంతో పాటు తమ కుటుంబ పోషణకు అనునిత్యం ఆధారమైన పాడిపశువులను ఈ ప్రాంతంలో రైతులు కన్నబిడ్డలవలే చూసుకుంటున్నారన్నారు. వ్యవసాయంలో నష్టపోయిన పాడిపశువులతో వచ్చే పాలను, పెరుగును అమ్మి పిల్లల చదువు ఇతర కుటుంబ ఖర్చును చాలా రైతు కుటుంబాలు ఆవులు, గేదేల పైనే ఆధాపడి



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ, ఎస్సై

ఉన్నారన్న సంగతి తమకు తెలుసన్నారు. ఈ నేపథ్యంలో అసలే కరువుతో అల్లాడుతున్న రైతులకు అంతరాష్ట్ర దొంగల ముఠా వారి పశువులను దొంగలించి వారి కుటుంబ పోషణపై దెబ్బకొట్టడం తమను కలచివేసిందని సిఐ, ఎస్సైలు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే పశువుల దొంగలను ఎలాగైనా అరెస్టు చేసి రైతులకు అండగా నిలబడాలని ఈ కేసును సవాల్‌గా తీసుకుని కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో తలదాచుకున్న ఈ ముఠాను అరెస్ట చేయడానికి కష్టపడి వలవేసి పట్టుకోవలసి వచ్చిందన్నారు. తీగలాగితే డొంక కదిలిందన్న చందాన తమిళనాడులోని అనేకల్ గ్రామంలో ఒక దొంగను పట్టుకోగా గ్రామస్తులంతా అడ్డగించినా మొక్కవోని విశ్వాస ంతో పట్టువదలకుండా ఎంతో సహసోపేతంగా ఇరువురుని అక ్కడి నుండి తమ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన ముగ్గురు దొంగలు పరారీలో ఉన్నారన్నారు. వీరిని కూడా త్వరలో పట్టుకుని దొంగల వద్దనున్న పశుసంపదను రైతులకు అప్పచెబుతామని వారు వెల్లడించారు. ఈ కేసు మిస్టరీని చేదించడంలో ఎంతో చాకచక్యంగాను ధైర్యసాహసాలు ప్రదర్శించిన పోలీసులు కోలా అంజి, అస్లాం, నరేష్, కదిరి రమణలను సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

# సమయానుకూలంగా నడవని బస్సులు

## - ఇబ్బందుల్లో విధ్యార్థులు,ప్రయాణీకులు

తలుపుల,ఫిబ్రవరి03,ప్రభాతవార్తః

కదిరి నుంచి తలుపుల మీదుగా ఓబుళరెడ్డిపల్లి,బూపతివారిపల్లి బస్సులు సమయానుకూలంగా ననడపకపోవడంతో విధ్యార్థులు,ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత నలభై సంవత్సరాల నుంచి టయానికి ప్రయాణిస్తున్న ఓబుళరెడ్డిపల్లి బస్సు నేడు టైము మార్పుతో ప్రయాణీకులు కష్టాలు వర్ణణాతీమయ్యాయని విధ్యార్థులు,ప్రయాణీకులు వాపోతున్నారు. గతంలో కదిరి నుంచి మధ్యాహ్నం మూడు గంటలకు వదిలే బస్సు నేడు రెండున్నర గంటలకే బయలుదేరి తలుపులకు 3గంటలకే వస్తుండటంతో విధ్యార్థులకు నాలుగు గంటలకు పాఠశాల వదులుతారు.దీంతో ఓ,బీ,ఆర్ బస్సు వెళ్ళిపోతుండటంతో విధ్యార్థులు ఆరు గంటల వరకు బస్టాండులో వేచి ఉండాల్సిందే.ఇకపోతే ఓబుళరెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విధ్యార్థులకు ఓ,బీ,ఆర్ బస్సు వెళ్ళిపోతే పులిగిండ్లపల్లి, కొత్తపల్లి,పెన్నబడివాండ్లపల్లి,ఓ,బీ,ఆర్ తాండా వెళ్ళే విద్యార్థులకు కనీసం ఆటో సౌకర్యం లేకపోవడంతో కాలినడకన వెళ్ళాల్సి వస్తోందని మా ఇబ్బందులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితులలో ఉన్నామని విధ్యార్థులు తమగోడు వెళ్ళబోస ుకున్నారు.అదే విదంగా బూపతివారి పల్లి బస్సు ఉదయం 7గంటలకే బూపతివారి పల్లి నుంచి బయలుదేరి వచ్చేస్తుంది, తిరిగి సాయంత్రం 7గంటలకే ఆ గ్రామానికి బస్సు వెళ్తోంది,దీంతో ఆ గ్రామానికి చెందిన ప్రయాణీకులు మండలకేంద్రానికి వచ్చి పనులు ముగించుకొని వెళ్ళాలంటే రాత్రికే గ్రామానికి చేరవలసి వస్తోందని ప్రయాణీకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మాగ్రామానికి ఆటో సౌకర్యం కూడా లేదన్నారు.ఈ విషయమై డి,యమ్‌ను కూడా సంప్రదించామని తెలిపారు. దీనిపై అధికారులు స్పంది ంచి గతంలో ఉన్న వేళల్లోనే తిరిగి బస్సులను నడపాలని కోరుకున్నారు.



కాలినడకన వెళ్తున్న విధ్యార్థులు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న పూల



వివాహ వేడుకల్లో పూల శ్రీనివాసులురెడ్డి

తలుపుల,ఫిభ్రవరి03,ప్రభాతవార్తః

మండలకేంద్రంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు గంజివా రిపల్లికి చెందిన ఆవుల శ్రీనివాసు లురెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి పాల్గొని వధూవరు లను ఆశీర్వదించారురు.ఈ సందర్భ ంగా వధూవరులు నిండు నిండు నూరేళ్ళు,అష్ట, ఐశ్వర్యాలతో ,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో పుత్తారెడ్డి,మల్లినా యుడు,చంద్రారెడ్డి, జహీర్,వెల్డి ంగ్ మాబ్బాష, బాస ్కర్‌రెడ్డి,రెడ్డిబాష,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్యంపై శ్రద్ధ వహించండి



మాట్లాడుతున్న ఈ,ఓ,ఆర్,డి శకుంతల

తలుపుల, ఫిబ్రవరి 03 ,ప్రభాతవార్తః

గ్రామాల్లో పారిశుద్యంపై శ్రద్ధ వహించాలని ఈ,ఓ,ఆర్,డి శకుంతల పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిది లోని ఓబుళరెడ్డిపల్లి సచివాల యాన్ని తనిఖీ చేశారు. సచివాల యంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.సచివాలయ సిబ్బంది ఎంతవరకు ఫీల్డ్‌లో ఉన్నా మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు స్పందననలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అదే విదంగా ఇంటి పన్నులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.నేడు ప్రతి కుటుంబం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందుతున్నదని వారు కట్టడానికి ఇబ్బంది లేదని తెలిపారు.ఆయుష్మాన్ భారత్ ఎంతవరకు చేశారని అడిగి తెలుసుకున్నాం ్ు.ఖచ్చితంగా డ్రెస్‌కోడ్ పాటించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

## గృహ సారథులు శిక్షణా కార్యక్రమానికి హాజరుకండి

### - ఎంపిపి మహమ్మద్ రఫినాయక్

తలుపుల,ఫిభ్రవరి03,ప్రభాతవార్తః

కదిరి శాసనసభ్యులు పి,వి.సిద్దారెడ్డి అధ్యక్షతన జరగబోవు ఒక రోజు శిక్షణా కార్యక్రమానికి గృహసారథులు తప్పక హాజరు కావాలని ఎంపిపి మహమ్మద్ రఫినాయక్ తెలిపారు. మండలకేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆవరణంలో శిక్షణా కార్యక్రమం ఉంటుందని తెలిపారు.సచివాలయ పరిదిలో ఉన్న వాలంటీర్లు గృహ సారథులతో కలిసి హాజరు కావాలని తెలిపా రు.అదే విదంగా సచివాల య కన్వీనర్లు తప్పక హాజరు కావాలని పేర్కొన్నారు.



ఎంపిపి రఫినాయక్

## మారెమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు, వైకాపా నాయకులు

నంబులపూలకుంట, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గోపాలపురం నందు నూతనంగా నిర్మించిన శ్రీ మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. మారె మ్మ తల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహిం చి అ అమ్మవారి కృపకు పాత్రు లయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చల్లని అమ్మ వారి దీవెనలతో రాష్ట్ర ప్రజలంతా సుఖసం తోషాలతో, పాడి పంటలతో జీవించాలని కోరుకున్నారు. అమ్మవారి దీవెనలు ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డిపై ఉండాలని వారు ఆయు ఆరోగ్యాలతాలో జీవించాలని, రాష్ట్ర ప్రజల కు మరిన్ని మంచి చేసే కార్యక్రమాలు చేపట్టే విధంగా సహాయ సహకారాలు అందించాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు మరియు వైకాపా నాయకులు, పాల్గొన్నా రు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు, వైకాపా నాయకులు

తాడిపత్రిఅర్బన్, జనవరి 3 ప్రభాతవార్త

పట్టణంలోని బాలాజీఫంక్షన్‌హాల్, మౌలానా అబుల్‌కలాం ఫంక్షన్‌హాల్, జెడ్ఎన్ ఫంక్షన్‌హాల్, ఆంధ్రనాం చరా మ్మ ఫంక్షన్‌హాల్‌తో పాటు ఓబులేసు కోనలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి రమేష్‌రెడ్డితో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాతపస్వి డాక్టర్ కె.విశ్వనాథ్‌కు ఘన నివాళి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

కళాతపస్వి డాక్టర్ కె.విశ్వనాథ్‌కు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్‌స్వామి మాట్లాడుతూ కె.విశ్వనాథ్ మృతి ఎంతో బాధాకర మన్నారు. ఆయన 1930 ఫిబ్రవరి 19వతేదీన గుంటూరు జిల్లా పెదపు లిపర్రులో జన్మించారన్నారు. ఆయన 50 సినిమాలకు దర్శకత్వం వహించారన్నారు. ఆయనకు నేషనల్ అవార్డులతో పాటు నంది అవార్డులు, 10 ఫిలింఫేర్ అవార్డులు దక్కాయన్నారు. ఆయన దర్శకత్వం వహించిన స్వయంకృషి, సిరివెన్నెల, సిరిసిరిమువ్వ, శారద, శుభసంకల్పం, సప్తపది, స్వాతికిరణం, ఆత్మగౌరవం, సూత్రదారులు, ఆపద్బాంధవుడు, సాగరసంగమం తదితర చిత్రాలు తెలుగువారు గరి ్వంచతగ్గ చిత్రాలన్నారు. కె.విశ్వనాథ్ ఆత్మ కైలాసనాథుని చెంతకు చేరుకోవాలని ఆ శివున్ని ప్రార్థిస్తున్నామని ఆయన తెలియచేశారు,. ఈ కార్యక్రమలో రామకృష్ణ, మురుగన్‌బాలు, మహేష్ స్టూడియో, శ్రీనివాసరెడ్డి, శారద, భూమా నాగరాగిణి, తదితరులు పాల్గొన్నారు.



కె.విశ్వనాథ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## కేంద్ర ప్రభుత్వం చేనేతలకు కొత్త బడ్జెట్ కేటాయించాలి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

చేనేతలకు కేంద్ర ప్రభుత్వం కొత్త బడ్జెట్ కేటాయించాలని జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప డిమాండ్ చేశారు. స్థానిక అంబాభవాని దేవాయలంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ యన మాట్లాడుతూ బడ్జెట్‌లో గతంలో 200 కోట్లు కేటాయించి ప్రస్తుతం 156 కోట్లు బడ్జెట్ ప్రైవేటు పెట్టడం చాలా అన్యాయమన్నారు. ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఇతర రాష్ట్రాలకు 86 కోట్లు మళ్లించడం ఏమిటని ఆయన ప్రశ్నిం చారు. చేనేతలకు 2 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి చేనేతలను ఆదుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు దాసరి జగన్నాథ్, జి ల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు గోవిందరావు, నియోజకవర్గం అధ్యక్షులు ఆనం ద్, శంకర్‌రావు, మల్లికార్జున, ఫకృద్దీన్, చేనేత నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రుషింగప్ప

## అశ్వత్థం వద్ద పెన్నానదిలో భద్రత ఏర్పాట్లు

పెద్దపప్పూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరులో వున్న శ్రీఅశ్వత్థనారాయణస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలో భాగంగా పెన్నానదిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను ఆలయం వారు, పోలీసు అధికారులు చేపట్టారు. గత రెండవవారం బ్రహ్మోత్సవాల్లో పుణ్యస్నానాలకు వెళ్లి ఇద్దరు మృతి చెందిన సంఘటన తెలిసిందే. దీంతో అధికారులు పెన్నానదిలో లోతట్టు గుంతలను పూడ్చివేశారు. ప్రమాదస్థలాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచ వేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ప్రమాదాలు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఎస్ఐ ఖాజాహు సేన్ తెలిపారు. మూడవ బ్రహ్మోత్సవాలల్లో పెన్నానదిలో ఎలాంటి ఇబ్బం దులు లేకుండా బోట్లు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశామన్నారు. భక్తులు సహకరించాలని వారు తెలియచేశారు.



. పెన్నానదిలో భద్రత ఏర్పాట్లు చేపట్టిన దృశ్యం

## 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలి

యల్లనూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

18 సంవత్సరాల వయసు నిండిన వారందరిని ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని తహశీలా ్దర్ రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బిఎల్ఒలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. ప్రతి ఒక్కరు ఆధార్ మొబైల్ నెంబర్‌కు లింక్ అయ్యేలా మ్యాపింగ్ చేయాలన్నారు. మృతి చెందిన వారి పేర్లను అన్ని ఆధారాలతో జాబితా నుండి తొలగించాలని తహశీల్దార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, బిఎల్ఒలు పాల్గొన్నారు.



తహశీల్దార్ రమాదేవి

## కళాతపస్వి కె.విశ్వనాథ్ మృతి తీరనిలోటు

### - రచయిత్రి నల్లాని రాజేశ్వరి తీవ్ర సంతాపం

అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు సినిమా ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో రెపరెపలాడించిన దర్శకుడు, కళాత పస్వి కె.విశ్వనాథ్ అని ప్రముఖ రచయిత్రి, సామాజిక కార్యకర్త నల్లాని రాజేశ్వరి అన్నారు. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మశ్రీ కె.విశ్వనాథ్ కన్ను మూయడం తీరని లోట న్నా రు. పలు సందర్భాల్లో ఆయనను కలిసే అవకా శం రావడం అదృష్టమన్నారు. తెలుగు చిత్ర పరిశ్ర మకు గొప్ప గౌరవాన్ని గుర్తింపును తీసు కొచ్చిన విశ్వనాథ్ 50కిపైగా సినిమాలకు దర్శక త్వం వహజంచారని చెప్పారు. జబారతీయ సంస్కృతికి చిహ్నామైన శాస్త్రీయ కళలను కథలుగా ఎన్నో అద్భుతమైన సినిమాలు చేశారని రాజేశ్వరి వివరిం చారు. కె.విశ్వనాథ్ పేరు చెబితే ఒక శంకరాభరణం, సాగర సంగ మం, స్వాతిముత్యం, సిరిసిరిమువ్వ సినిమాలు గుర్తుకువస్తాయన్నారు.



కె.విశ్వనాథ్‌తో రచయిత్రి నల్లాని రాజేశ్వరి (ఫైల్)

## వివాహవేడుకులకు హాజరైన హర్షవర్ధన్‌రెడ్డి



వధూవరులతో కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

పట్టణంలో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకలకు యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి - జెడిఎ



అవగహన కల్పిస్తున్న జెడిఎ

యల్లనూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

పచ్చిరొట్ట ఎరువుల వాడకం వల్ల భూమిలో కార్బన్ శాతం పెరిగి సాగు భూములు సావరవంతంగా తయారవుతాయని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ పేర్కొన్నా రు. శుక్రవారం మండలంలోని 85 నిట్టూరు రైతు భరోసా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి పెట్టుబడులు తగ్గే విధంగా మెళకువలు పాటించాలన్నారు. అలాగే రైతులు ఎంపి కిసాన్ ఈకెవైసి పెండింగ్ వుంటే చేయించుకోవాలన్నారు. రైతులు ఏ పంట అయితే వేశారో ఖచ్చితంగా ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు. శనగలకు మద్దతు ధర కేటాయించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎఒ రామకృష్ణుడు, ఎంపిఇఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోనే అసాంఘీక శక్తులకు అడ్డుకట్ట

## - గ్రామస్థాయి నాయకుల సమావేశంలో డిఎస్పి

గాండ్లపెంట, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:

విద్యతోనే మహిళలు అసాంఘీక శక్తుల నుండి రక్షించుకోగలుగుతారని కదిరి డిఎస్పి భవ్యకిషోర్ తెలిపారు. ఆర్‌డిటి ఆధ్వర ్యంలో మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ నందు శుక్రవారం నిర్వహించిన గ్రామ స్థాయి నాయకులు స్వస్తీకరణ సమావేశానికి కదిరి డిఎస్పి ముఖ్య అతిథి హాజరయ్యారు. మహిళలను ఉద్దేశించి డిఎస్పి మాట్లాడుతూ గ్రామాల్లో తలెత్తిన చిన్న చిన్న సమస్యలను గ్రామల్లోనే పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. ముఖ్యంగా యువతులు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ యాప్ ప్రతి ఒక ్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని సూచించారు. విద్యతోనే అసాంఘీక శక్తులను అడ్డుకోవచ్చని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి గ్రామ సచివాలయంలోనూ మహిళ పోలీసు లు ఉన్నారన్నారు. కావున గ్రామంలో ఏ సమస్యలు ఉన్న మహిళా పోలీస్‌ల దృష్టికి తీసుకెళ్ళాలని మహిళలు, యువతులను ఇబ్బం ది పెడుతు న్న వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని డిఎస్పి తెలియ జేశారు. ఈ సందర్భంగా కదిరి చట్టుప్రక్కల 10 మండలాల నుండి వచ్చినటువంటి 18 గ్రామా లకు చెందిన గ్రామస్థాయి లీడర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యంగా గ్రామాల్లో మహిళలు, యువతులు, బార్య భర్తలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి గ్రామస్థాయి సభ్యులు డిఎస్పికి వివరించారు. ఈ సమావేశంలో కదిరి రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ, రూరల్ సిఐ శంకర్‌నాయక్, ఎస్సై మల్లికార్జునరెడ్డి, ఏటిఎల్ కృష్ణ, పలువురు ఆర్‌డిటి సిబ్బంది, లీడర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కదిరి డిఎస్పి

# ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం

## - ప్రజాసంక్షేమ యాత్రలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## - పెద్దారెడ్డి ప్రజాసంక్షేమ యాత్రకు భోగాతి మురళీమోహన్‌రెడ్డి, నైరుతీరెడ్డి సంఘీభావం

పామిడి, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త

ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఈక్రమంలో ఆయన అమలు చేస్తున్న పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాభ్యున్నతికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలంటూ తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజాసంక్షేమ యాత్ర శు క్రవారం పెద్దవడుగూరు మండలం చిత్రచేడుకు చేరుకోగా పామిడి ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, గుంతకల్లు మున్సిఫల్ వైస్‌చైర్మెన్ నైరుతీరెడ్డి సంఘీభావం తెలియజేస్తూ కేతిరెడ్డి పెద్దారెడ్డితో కలిసి యాత్రను కొనసాగించారు. ఈసం దర్భంగా ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యం తో ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి చేయూతనను అందించే క్రమంలో అమలు చేస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసీపీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తద్వార మరో 30 ఏళ్ళు ఆయన ముఖ్యమంత్రిగా ఉంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గుంతకల్లు మున్సిఫల్ వైస్‌చైర్మెన్ మైనూబీ, కౌన్సిలర్ శివ, బేదాల వెంకటరాముడు, పామిడి, పెద్దవడుగూరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి సంఘీభావం తెలుపుతున్న దృశ్యం.

